డాక్టర్ బి.వి.రామన్ జ్యోతిష గ్రంథావళి

# గ్రహ భావబలములు



ఆంగ్ల మూలం
డాక్టర్ బి.వి.రామన్

తెలుగుసేత
పాలపర్తి శ్రీకాంత్

మోహన్ పబ్లికేషన్స్, రాజమహేంద్రవరము

# షడ్బలములు

## ప్రవేశిక

**1. ఉదాహరణ జాతకము:**

మనం "A Manual of Hindu Astrology" పుస్తకం ద్వారా ఖగోళ, జ్యోతిష శాస్త్రాలను అనుసరించి జన్మకుండలిని ఎలా వేయాలో నేర్చుకున్నాం. అక్కడ మనం ఒక జాతకాన్ని ఉదాహ రణగా తీసుకొని వివిధ విషయాలను వివరించడం కోసం వివిధ సూత్రా లను తెలియచెప్పడం కోసం ఆ జాతకాన్ని వాడినాం. ఇక్కడ కూడ అదే జాతకాన్ని వివిధ రకాలైన బలాలను గణించడం కోసం వాడు తున్నాం.

**2. జనన వివరాలు :**

ఈ క్రింద ఇచ్చినటువంటి జాతక వివరాలు జ్యోతిష్య శాస్త్రపు గణితాన్ని వివరించటం కోసం చాలా అవసరం.

**3. జన్మస్థలం :**

స్త్రీ, $13^{0}$ ఉత్తర అక్షాంశము 5 గం॥ 10ని॥ 20 సెకన్లు తూర్పు రేఖాంశము.

**4. జనన కాలము మరియు తేది :**

2గం॥ 6ని॥ 16 సెకన్లు P.M.(స్థానిక కాలమానం) లేదా సూర్యోదయా నంతరం 20–32 ఘడియలు 16.10.1918 తారీఖున.

**5. ఇతర వివరాలు :**

సూర్యోదయం 5–54ని॥ A.M. (స్థానిక కాలమానం) లేదా 6 గం॥ 8ని॥లు A.M.(A.T.) నతం (పశ్చాత్‌నతం) 5–50 ఘడియలు అహస్సు 29–20 ఘడియలు.

**6. జన్మకాల నిరయన గ్రహస్థితి :**

హిందూ జ్యోతిష్యం నక్షత్రాలపై ఆధారపడి గ్రహాల స్థితులను అధ్యయనం చేస్తుంది. క్రింద మేము నిరయన స్థితులను (అయనాంశ తీసివేసి) ఉదాహరణ జాతకానికి ఇస్తున్నాము.

| గ్రహాలు | నిరయన స్థితి | | |
|---|---|---|---|
| | భాగ గం॥ | లిప్త ని॥ | విలిప్త సె॥ |
| సూర్యుడు | 180 | 53 | 55 |
| చంద్రుడు | 311 | 17 | 19 |
| కుజ | 229 | 30 | 34 |
| బుధ | 181 | 31 | 34 |
| గురు | 84 | 0 | 49 |
| శుక్ర | 171 | 9 | 56 |
| శని | 124 | 22 | 41 |
| రాహు | 234 | 23 | 47 |
| కేతు | 54 | 23 | 47 |

**7. కేంద్రాలు :**

ఉదాహరణ జాతకంలో

| | | |
|---|---|---|
| ఉదయ లగ్నము లేదా లగ్న భావము | 298 | 27 |
| అస్థ లగ్నము లేదా సప్తమ భావము | 118 | 27 |
| మధ్య లగ్నము లేదా దశమము | 216 | 30 |
| పాతాళ లగ్నము లేదా చతుర్థము | 36 | 30 |

**8. ఇతర భావాలు :**

వీటిని A Manual of Hindu Astrology లోని 88వ వివరణ ద్వారా, సూత్రాల ద్వారా కనుగొనవచ్చు.

**9. బలములు :**

గ్రహాలు తమ స్థితివల్ల, భావాలు భావస్థితి గ్రహం వల్ల భావంపై దృష్టిగల గ్రహంవల్ల కొన్నివిధములైన బలాన్ని అలాగే బలహీనతలను పొందు తాయి. గ్రహాలయొక్క మరియు భావాల నిజమైనటువంటి శక్తిని లేదా బలాన్ని తెలుసుకోవాలి అంటే, జ్యోతిశ్చక్రంలో వాటి స్థితిని వివిధ రకాలైన మార్గాల ద్వారా అంచనా వేయాలి. వివిధ రకాలైన ఈ శక్తులనే గ్రహ బలాలు అని పిలుస్తారు.

**10. షడ్బలములు :**

పరాశర పద్ధతి “6” రకాలైన బలములను వివరిస్తుంది. 1) స్థాన బలము 2) దిగ్బలము 3) కాలబలము, 4) చేష్టాబలము 5) నైసర్గిక బలము, 6) దృష్టిబలము. ఇలా బలాలను సాధించటం కోసం ఖగోళ జ్యోతిష్య శాస్త్ర సూత్రాలలో మంచి పరిజ్ఞానం అవసరం.

**11. షడ్బలాల ఉపయోగం :**

ఈ షడ్బలాల యొక్క ఉపయోగం జాతక పరిశీలనలో ఎన్నో విధాలుగా ఉంటుంది. ఆయుర్దాయ గణనం విషయంలో గ్రహ, భావ ఫలాలు, బలహీనతలు లెక్కలోకి తీసుకుంటాం. దశాంతర దశలను లెక్కించే టప్పుడు మనము, లగ్నము, సూర్యుడు మరియు చంద్రుడు ఈ మూడింటిలో బలవత్తరమైన దానికి మొదటి గ్రమ దశను కనుగొంటాం. లగ్నం బలమైనదా, సూర్యుడు బలమైనవాడా, ఇద్దరిలో ఎవరు ఎక్కువ బలవంతుడు అన్న విషయం వాటి బలాలను సాధించడం వల్ల మాత్రమే తెలుస్తుంది. వివిధ భావాలను అనుసరించి భవిష్యత్‌ను నిర్ణయించే టప్పుడు ఆభావాలయొక్క బలాలు ప్రాముఖ్యతను సంతరించుకొం టాయి. ఉదాహరణకు సూర్యదశలో చంద్ర భుక్తి యొక్క ఫలితాలను నిర్ణయించడానికి ఆ రెంటిలో ఏగ్రహంబలాన్ని కల్గిఉందో నిర్ణయించాలి. సూర్యుడు కనుక బలవంతుడు అయినట్లయితే ఫలితాలు సూర్యునిపై ఆధారపడి ఉంటాయి. అదే చంద్రుడు అధిక బలవంతుడు అయితే సూర్యుడు దశాధిపతి అయినా కూడా చంద్రుడు తన స్థితిని అనుసరించి ఫలితాలను ఇస్తాడు. ఎప్పుడయితే మనం షడ్బలాల సాధన సరిగ్గా చేస్తామో అపుడు వాటి ఆధారంగా భవిష్యత్‌ను చక్కటి ఆత్మవిశ్వాసంతో నిర్ణయించి చెప్పగలుగుతాం. మరో విధంగా చెప్పటం అంటే షడ్బల ములు ఒకరి జాతకంలోని భావాలు గ్రహాలకు సంబంధించిన ఆస్తులను – అప్పులను తెలియజేస్తాయి.

# భావాలపై గ్రహముల ప్రభావం

## భావస్థితి - బలము

12. జాతక చక్రంలో వివిధ భావాలలో గ్రహాలు ఉండటం మనం గమనిస్తాం. కొన్ని గ్రహాలు భావమధ్యమంలో ఉంటే ఇతర గ్రహాలు భావారంభంలో కాని, భావాంతంలో కాని ఉంటాయి. ఈ మూడు స్థితులలోను ఆయా భావాలోని గ్రహస్థితి ఒకే విధమైన ఫలితాన్ని ఇవ్వదు. కావున ఫలితాలలో తేడా ఉంటుంది. ఒక భావంలో ఉండటం వల్ల గ్రహం ఆ భావానికి ఎంత శక్తిని ఇస్తుంది? దీనిని మనం గ్రహం యొక్క భావస్థితి బలం అని చెపుతాం.

**13. భావసంధిలో గ్రహాలు :**

భావసంధి అంటే ఒక భావం అంతమై మరియొక భావం ఆరంభమయ్యే స్థానం. ఏదైనా గ్రహం ఈ స్థితిలో ఉన్నట్లయితే ఆ గ్రహం శక్తిహీనమవుతుంది. ఏ విధమైన ఫలితాలను ఇవ్వజాలదు.

**14. భావ మధ్యమంలోని గ్రహాలు :**

ప్రతి భావం యొక్క ప్రభావం ఆ భావం యొక్క ఆరంభ సంధి దగ్గర మొదలై భావ మధ్యమము వద్ద ఉన్నత స్థితిలో ఉంటుంది. భావ మధ్యమం నుంచి నెమ్మదిగా తగ్గుతూ భావ అంతంలో శూన్యం అవుతుంది. ఏదైనా గ్రహం భావమధ్యానికి భావ విరామ సంధికి (భావ అంత్యం) మధ్యలో కనుక పడినట్లయితే త్రైరాసికం ద్వారా బలాన్ని కనుగొనాలి. ఏ గ్రహం అయినా భావ సంధులలో శూన్య ఫలితాన్ని భావమధ్యమంలో పూర్తి ఫలితాన్ని ఇస్తాయి.

**15. ప్రభావాన్ని గణించడం :**

ఏ భావం పైన అయినా ఆ భావంలోని గ్రహం చూపే ఫలితాన్ని నిర్ణయించాలి అంటే ఆ భావం యొక్క పూర్వభాగాన్ని ఉత్తర భాగాన్ని లెక్కించాలి. గ్రహం ఏ భాగంలో ఉందో చూడాలి.

**16. స్థితి బల నిర్ణయం :**

గ్రహం పూర్వభాగంలో ఉన్నట్లయితే గ్రహం యొక్క స్థితి నుండి భావారంభాన్ని తీసివేయాలి. అదే గ్రహం కనుక ఉత్తర భాగంలో ఉన్నట్లయితే విరామ సంధి నుండి ఆ గ్రహాన్ని తీసివేయాలి. ఈ వచ్చిన శేషం, స్థితి బల పరిధి అవుతుంది. ఇలా వచ్చిన దానిని పూర్వ భాగం లేదా ఉత్తర భాగంచేత భాగించాలి. అంటే గ్రహం పూర్వభాగంలో ఉంటే అదేభాగంచేత ఉత్తరభాగంలో ఉంటే దాని చేత భాగించాలి. వచ్చిన ఫలితం భావస్థితి బలాన్ని ఇస్తుంది. పైన చెప్పిన దానిని క్లుప్తంగా వివరించవచ్చు.

**పూర్వ భాగ గ్రహము :**

అ) గ్రహ స్థితి – ఆరంభ సంధి = స్థితి బల పరిధి, ఆ) స్థితి బల పరిధి / భావ పూర్వభాగం = భావస్థితి బలము.

**ఉత్తరభాగ గ్రహం :**

అ) విరామ సంధి – గ్రహ స్థితి = స్థితి బల పరిధి ఆ) స్థితి బలము = స్థితి బల పరిధి / ఉత్తర భాగం.

**ఉదాహరణ 1) :**

ఈ జాతకంలోని గ్రహాలకు స్థితి బల పరిధిని కనుక్కోవాలి.

| గ్రహము | భావము | పూర్వభాగము లేదా ఉత్తర భాగం |
|---|---|---|
| రవి | నవమం | పూర్వ |
| చంద్ర | ప్రథమం | ఉత్తర |
| కుజ | దశమం | ఉత్తర |
| బుధ | నవమం | పూర్వ |
| గురు | షష్టమం | పూర్వ |
| శుక్ర | నవమం | పూర్వ |
| శని | సప్తమం | ఉత్తర |
| రాహు | ఏకాదశం | పూర్వ |
| కేతు | పంచమం | పూర్వ |

## పూర్వభాగంలోని గ్రహాల స్థితి బలపరిధి

| గ్రహము | స్థితి | ఆరంభ సంధి | స్థితి బల పరిధి |
|---|---|---|---|
| రవి | $180^0$ 53’ 55” | $167^0$ 31’ 30” (నవమం) | $13^0$ 22’ 25” |
| బుధ | 181 31 34 | 167 31 30 (నవమం) | 14 0 4 |
| గురు | 84 0 49 | 77 31 30 (షష్ఠమం) | 6 29 19 |
| శుక్ర | 171 9 56 | 167 31 30 (నవమం) | 3 38 26 |
| రాహు | 234 23 47 | 230 14 30 (ఏకాదశం) | 4 9 17 |
| కేతు | 54 23 47 | 50 14 30 (పంచమం) | 4 9 17 |

## ఉత్తరభాగంలోని గ్రహాల స్థితి బలపరిధి

| గ్రహం | విరామ సంధి | గ్రహాల స్థితి | స్థితి బల పరిధి |
|---|---|---|---|
| చంద్ర | $314^0$ 48’ 30” | $311^0$ 17’ 19” (ప్రధమ) | $3^0$ 31’ 11” |
| కుజ | 230 14 30 | 229 30 34 (దశమం) | 0 43 56 |
| శని | 134 48 30 | 124 22 41 (సప్తమ) | 10 25 49 |

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Graha+Bhava+Balamulu**

* * *